# వినదగు ఎవ్వరు చెప్పినా.....

(మంచి పద్యాల మణిహారం)

సేకరణ:

ఐనకోట. రవికుమార్

## ఒక్క క్షణం....

ప్రియ మిత్రులారా!

పత్రి పువ్వుకి ఒక అందం. ఒక్కోరకమైన సుగంధం వుంటుంది. అలాంటి వివిద రకాలైన, పూలను ఏర్చి, పేర్చి మాలగా చేసి పత్రి ఒక్కరికి పుష్పగుచ్ఛంలా ఇవ్వాలనే ఆలోచనలోంచి ఈ పద్యాల సేకరణ జరిగింది.

ఇందులోని పత్రి పద్యము  మన నిత్యజీవితంలో ఎదురయ్యే పత్రి సమస్య పరిష్కారానికి అండగా నిలుస్తుంది.

పిల్లలు, పెద్దలు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అందరూ ఇవి భావ యుక్తంగా, రాగ యుక్తంగా నేర్చుకొంటే చాలు వారి జీవితాలు చాలా హాయిగా సాగిపోతాయి.

మనం మన పిల్లలకి ఎంతో ఆస్తిని కూడబెట్టి ఇవ్వాలని తాపత్రయ పడతాము.

ఈ 50కి పైగా పద్యాలు కూడా అంతకన్నా ఎక్కువే. ఎందుకంటే 50 కోట్ల కన్నా విలువ చేసే పద్యాలు ఇక మీ సొంతం

చదవండి, ఆలోచించండి, ఆనందించండి, సదా అందులోని నీతిని పాటించండి.

ఈ పద్యాల సేకరణ ప్రభుత్వ పాఠ్యపుస్తకాల నుంచి మరియు ఇతర పుస్తకాల నుంచి సేకరణ చేయడమైనది.

ఈ అత్యంత విలువైన పద్యాలను రాసిన శతకకారులు వేమన,బద్దెన,కరుణశ్రీ, నార్ల, నరసయ్య మొ॥ వారందరికి పేరు పేరునా పాదాభివందనం చేస్తూ... వారికి తెలుగు జాతి సదా ఋణపడి వుంటుందని కోరుకుంటున్నాము. ఇందులో ఎలాంటి తప్పులున్నా దయయుంచి మన్నించి, మహనీయుల భావ మకరందాన్ని మాత్రం గ్రోల వలసిందిగా మనవి.


ఇట్లు,

ఐనకోట. రవికుమార్.

యం.పి.పి.యస్ బొల్లవారిపాళెం.

బాలాయపల్లి మండలం, నెల్లూరు జిల్లా.





cell. 9704800096

## వినదగు ఎవ్వరు చెప్పినా...!

### (మంచి పద్యాల మణిహారం)

1 పుత్రోత్సాహము తండ్రికి
బుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా
పుత్రుని గనుగొని పొగడగ
బుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ!

భావం:– పుత్రుడు పుట్టినప్పుడు సంతోషించడం గాదు
ఆ పుత్రుడు అందరి మన్ననలను పొందేలా
ఎదిగినపుగే ఆ తల్లిదండ్రులకి నిజమైన సంతోషం.

2 అప్పిచ్చువాడు, వైద్యుడు
ఎప్పుడు నెడతెగక బారు నేరును ద్విజుడన్
చొప్పడిన యూరనుండుము
చొప్పడకున్నట్టి యూరు జొరకుము సుమతీ!

భావం:– మనం ఎలాంటి ఊరులో నివసిచాలంటే
అక్కడ అప్పిచేవాడు, వైద్యుడు, ఎల్లప్పుడూ
ప్రవహించేనది, బాహ్మణుడు కనీసం వీరందరూ ఉండాలి.

3 కులములోన నొకడు గుణవంతుడుండిన
కులము వెలయు వాని గుణము చేత
వెలయు వనములోన మలయజంబున్నట్లు
విశ్వదాభి రామ! వినుర వేమ!

భావం:– అడవిలో ఒక మంచి గంధపు చెట్టు ఉన్నా ఆ అడవి
అంతా తన సుగంధాన్ని వ్యాపింపచేస్తుంది.
అలాగే ఆ కులంలో ఒక్క ఉత్తముడున్నా చాలు.
మొత్తం ఆ కులమంతా అతడి కీర్తితో వెలుగుతుంది.

4 బహుళ కావ్యాములను పరికిపగా వచ్చు
బహుళ శబ్ధచయము బలుకవచ్చు
సహనమొక్కటబ్బ చాలా కష్టంబురా!
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం:- ఎన్ని కావ్యాలని చదివినా, ఎన్ని మాటలు నేర్చినా ఎంత పాండిత్యమున్నా ఏం లాభం? ఓర్పుని అలవరచుకోవడం చాలా కష్టం కదా!?

5 తల్లి దండ్రి మీద దయలేని పుత్రుడు
పుట్టనేమి వాడు గిట్టనేమి?
పుట్టలోని చెదలు పుట్టవా గిట్టవా
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం:- ఎన్నో త్యాగాలకి తలపడి పెంచిన తల్లిదండ్రులపైన అవగింజంతైనా ప్రేమ లేని పుత్రులు పుట్టలోని చెదలులా కేవలం హీన చరితులుగా మిగిలిపోతారు.

6 కమలములు నీట బాసిన
గమలాప్తుని రశ్మిసోకి కమలిన భంగిన్
దమతమ నెలవులు దప్పిన
దమ మిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ!

భావం:- సూర్యుడు తామర పూలకి స్నేహితుడి లాంటి వాడు. తామరలు నీటిలో ఉన్నప్పుడు సూర్యుని కిరణాలు తాకి విచ్చుకుంటాయి. ఆ పూలు నీటి నుండి బయట పడితే అవే సూర్యకిరణాలు తాకి అవి వాడిపోతాయి. అట్లే తమ స్ధానం తప్పితే మిత్రులు కూడా శత్రువులే అవుతారు.

7 ఉప్పు కప్పు రంబు నొక్క పోలిక నుండు
చూడ చూడ రుచుల జాడ వేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ వినువ వేమ!

భావం:– చూడడానికి ఉప్పు – కర్పూరం ఒకేలా కనిపిస్తాయి.
నోట్లో వేసుకుంటే వాటి రుచులు వేరని తెలుస్తుంది.
అలాగే మనుషుల్లో మంచివాళ్ళు వేరుగా ఉంటారు.
వారి యొక్క మంచితనం సందర్భాన్ని బట్టి గుభాళించుతుంది.

8 తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్
దల దోక యనక నుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

భావం:– పాముకు తలలో, తేలుకు తోకలో విషం ఉంటుంది.
మరి చెడ్డవానికి శరీరమంతా విషం ఉంటుంది.

9 అన్ని దానములను నన్న దానమె గొప్ప
కన్న తల్లికంటె ఘనము లేదు
ఎన్న గురుని కన్న నెక్కుడు లేదయా
విశ్వదాభిరామ వినుర వేమ!

భావం:– దానాలలో అన్న దానము చాలా గొప్పది.
కన్న తల్లి మరియు గురువుల కంటే
ఎవరూ గొప్ప కాదు.

10 ఎప్పుడు సంపద కలిగిన
అప్పుడు బంధువులు వత్తురది ఎట్లన్నన్
తెప్పలుగ జెరువు నిండిన
కప్పలు పది వేలు చేరు గదరా సుమతీ!

భావం:– చెరువు నిండుగా నీరు వున్నప్పుడే వేలకొలదీ
కప్పలు చేరినట్లుగా, మన వద్ద సంపద
వున్నప్పుడే బంధువులు గూడా చేరుతారు.

11 కనకపు సింహాసనమున
శునకము గూర్చుండ బెట్టి శుభలగ్నమునం
దోనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ!

భావం:– ఒక మంచి ముహూర్తాన కుక్కను తెచ్చి బంగారు సింహాసనం
మీద కూర్చోబెట్టి పట్టాభిషేకం చేసినా దాని వెనుకటి గుణం
పోదు. అలాగే నీచుణ్ణి ఎంత గౌరవంగా చూసినా వాడు
నీచగుణాన్ని వదులుకోలేడు.

12 కోపము నను ఘనత కొంచమైపోవును
కోపము నను మిగుల గోడు చెందు
కోపమడిచెనేని కోరిక లీడేరు
విశ్వదాభిరామ వినుర వేమ!

భావం:– కోపం వలన గొప్పతనం తగ్గిపోతుంది.
కోపం దు:ఖాన్ని కలుగజేస్తుంది. కోపాన్ని
ఎవరైతే అదుపు చేసుకోగలరో వారి కోరికలు
నెరవేరుతాయి.

13 అనగ ననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినుర వేమ!

భావం:– సాధన చేయగా చేయగా రాగాలాపన
ఇంపుగా వుంటుంది. తినగా తినగా వేపాకు
తియ్యగా వుంటుంది. సాధన చేస్తే
ఏ పనులైనా నెరవేరుతాయి.

14 కూరిమి గల దినములలో
నేరము లెన్నడును గలగనేరవు మఱియా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

భావం:– పరస్పరం స్నేహమున్న రోజులలో తప్పులెప్పుడు
కనిపించబోవు. ఆ స్నేహం చెడిపోగానే
అన్నీ తప్పుగానే కనబడుతుంటాయి. ఇది నిజం.

15 విద్య వలనను వినయంబు, వినయమునను
బడయు పాత్రత, పాత్రత వలన ధనము
ధనము వలనను ధర్మంబు, దీని వలన
ఐహికాముష్మిక సుఖములందు నరుడు.

భావం:– మనిషికి విద్య వలన వినయం కలుగుతుంది.
వినయం వలన యోగ్యత వస్తుంది.
యోగ్యత వలన సంపద చేకూరుతుంది.
సంపద ఉంటే ధర్మగుణం పెరుగుతుంది.
దీని వలన ఈ లోకంలోనూ, పరలోకంలోనూ
సుఖం లభిస్తుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vinadagu+Evvaru+Cheppina**

* * *